# అభిప్రాయ భేదాలు

ఒంటెద్దు బండిలా కుంటి నడక నడుస్తూందిబస్సు. క్రిక్కిరిసి ఉన్నారు సీటనిలో జనం. "దీనికి కెపాసిటీ లేదా" అంటూ తన సందేహాన్ని వెలిబుచ్చాడో ప్రయాణీకుడు నొసట పట్టిన చెమట తుడుచుకుంటూ. ఎవరి నుద్దేశించి అన్నాడో తెలియదు. బహుశా అందరినీ ఉద్దేశించి అన్నాడేమో! లేక తనలో తానే అనుకున్నాడేమో? అందుకే కాబోలు ఎవరి నుండీ సమాధానం రాలేదు. తరవాత అతని ముఖ కవళికలను బట్టి తనకు తానే సమాధానపడినట్లు అర్థమవుతూంది. కాని, కొద్ది క్షణాలలోనే అతని ప్రశ్నకు సమాధానం దొరికింది. బస్సు హఠాత్తుగా ఆగిపోయింది. సడెన్ బ్రేక్ వెయ్యడం వల్ల ఒకరి తల మరొకరి తలతో పోటీ కెళ్ళడం (ఒకే పొడవు ఉన్న వారి విషయంలో), పొట్టిగా ఉన్న వారి తలలు పక్కనే ఉన్న పొడవుగా ఉన్న వారి గుండెలను ఢీ కొట్టడం, చివరి సీట్లలో ఉన్న వారి తలలు ఊపరకు చెప్ప ముద్దివ్వడం, గేటు వద్ద ఉన్న వారు జారి పడి తమాయించుకోవడం ఒకసారి జరిగింది.

"అబ్బ! పైన పడతా వేం? నీకు అక్కా చెల్లెళ్ళు లేరూ?" ఒక స్త్రీ కంఠం విరుచుకు పడింది.

"ఉన్నారు కాని, పెళ్ళాం లేదు" అన్నాడు ఉక్రోషంతో బస్సు తోపుకు ఆమె పైన పడిన యువకుడు.

"సంతోషించాంలే?" స్త్రీ కంఠంలో ఈ సారి విసుగు, అసహ్యం, కోపం మిళితమయి ఉన్నాయి.

"అయితే కృతజ్ఞుణ్ణి" యువకుని హేళన ధోరణి. మిగిలిన ప్రయాణీకుల్లో అతని మాటల్లోని అంతరార్థాన్ని అర్థం చేసుకున్న వారు ఫక్కున నవ్వారు ఆపుకోలేక.

శూన్యంలోకి చూస్తూ స్తబ్ధంగా ఉన్న సత్యం ఒక్కసారిగా ఉలిక్కిపడి నవ్వుతున్న వారి వైపు చూడసాగాడు, విషయమేమిటో అర్థంకాక.

'కాకపోతే ఏమిటి? సంత లోకి వచ్చి నన్ను ముట్టుకోకంటే ఎలా కుదురుతుంది? అతను మాత్రం కావాలని పైన పడ్డాడా? బస్సు కుదుపుకు ఆపుకోలేక కాని. నీవు మాత్రం? మరొకరిపై పడలేదా?' అని అడగాలనుకుని లేచి నిలబడ్డాడు ఆవేశంలో తోటి ప్రయాణీకుడు. కాని ఇంతలో ఏమయిందో కిమ్మనకుండా వెను దిరిగి తన సీట్లో చేరగిల పడిపోయాడు మనసులోని భావాన్ని ధైర్యంగా వెలిబుచ్చలేని ఆ పిరికి సన్నాసి.

'దిగండి, బాబూ, దిగండి'. కండక్టరు బతిమాలుతున్నాడు.

'ఇక్కడ దిగమంటా వేటి? నా వింకా పావా దూరం ఎళ్లాలి?'

కండక్టర్ అభ్యర్థనను తిరస్కరిస్తూ అన్నాడో రైతు కుర్రాడు.

"ఒరేయ్" నాయనా? మా మొగుడొస్తున్నాడు. అందాక దిగరా. తరవాత ఎక్కుదువు కాని." కండక్టర్ సర్ది చెబుతూ ఒప్పిస్తున్నాడు.

'ఇదేటి? మొగుడంటాడు. మొగోడి? మొగుడేటి?' తనలో తానే అనుకుంటూ ఆశ్చర్యపోయింది ఓ పల్లె పడుచు. ఎవరో సరిగ్గా అదే సందేహాన్ని వెలిబుచ్చినట్టుంది. అందుకే "అదేనయ్యా? ఆర్. టి. వో. వస్తున్నాడట. ఇప్పుడే ఎదురు వెళుతున్న బస్సు డ్రైవరు సౌంజ్ఞ చేస్తూ చెప్పాడు" అని సమాధానం చెప్పి 'దిగండి బాబూ మీ పుణ్యముంటుంది' అని ఇంకా బతిమాలుతున్నాడు కండక్టరు. కొందరు కరుణ రసార్ద్రులయి కిందికి దిగుతున్నారు. పాపం మనిషికి పెద్ద సాయం చేస్తున్నా మన్న ఫోజులో. కాని వారు సహాయ పడుతున్నది అవినీతి కనీ, దొంగతనానికి మరింత దోహదం చేస్తున్నా రనీ వారిలో ఎవరికీ తట్టలేదు.

మరి కొద్ది సేపటికి ఆర్. టి. వో. రావడం, బస్సి చెక్ (తనిఖీ) చెయ్యడం, కండక్టర్ తో ఏవో గుసగుస లాడటం, కండక్టర్ ఇచ్చిన 'కేష్ బాగ్' తో వెళ్ళడం, తరవాత ఆర్. టి. వో. వెళ్ళిపోవటం, బస్సు కదలడం—అంతా జరిగిపోయింది.

'లంచం ఎలాగూ ఇస్తున్నావుకదా— మళ్ళీ వాళ్ళందర్నీ ఎందుకు బస్సు నుండి దింపా' అని అడిగిన సత్యానికి సమాధానంగా - 'అంతా సక్రమంగా జరిగినా వీడికి లంచాలివ్వక తప్పదు బాబూ. లేకపోతే ఏదో 'రిమ్కా' పెడతాడు' అన్నాడు కండక్టరు.

తరువాత స్టాపులో బస్సు ఆగింది. దిగవలసిన వారు దిగుతుంటే, ఎక్కే వారు అడ్డగిస్తున్నారు. ఊకవేస్తే రాలనంతటి జనంలో బరువుగా ఈడ్చు కుంటూ బయలు దేరింది బస్సు. ఆ స్టాప్ వద్ద ఎక్కిన వారిలో ఎక్కువ మందీ కొండ జాతి వారు. కాపీ వన్ను ఒక్కటే తప్ప మొండి వారిన వారి బండ శరీరంపై మరే ఆచ్ఛాదనమూ లేదు. మెడలో అత్తికర్ర, చేతిలో వెదురు కర్ర, చెవికిఉన్న 'పిరకమ్మ' (రింగు, లావుపాటి జుట్టు, గారబేరిన పళ్ళు, మట్టి కంపు కొట్టే శరీరం—ఇదీ వాళ్ళ వేషం. ఇక భాష అంటారా? అది మనకు అంతని విషయం. వాళ్ళను చూసి మిగతా ప్రయాణీకులు అసహ్యించు కుంటున్నారు. ముక్కు మూసు కున్నవారు, దూరంగా జరిగేవారు, [illegible] వచ్చింది. సత్యానికి కూడా మొదట అసహ్యం వేసింది. కాని మరుక్షణమే తనను తాను తిట్టుకొని, తన మన సింకా ఇంతటి సంకుచితంలో ఉన్నందుకు సిగ్గు పడ్డాడు. ఆదర్శ భావాలు ఉండగానే సరిపోదు. వాటిని ఆచరణలో పెట్టక పోతే ఆ భావాలకు అర్థం లేదు అని తనను తాను మందలించుకున్నాడు. ఓ ముసలాయన సంకలో ఓ చంటి వాణ్ణి పట్టుకుని నిల్చోలేక, కూర్చో లేక సతమత మౌతుంటే తన ప్రక్క కూర్చోమని సౌంజ్ఞ చేశాడు సత్యం. ఆ ముసలాయన కళ్ళతోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ కూర్చున్నాడు. "వాడి కెందుకు చోటిచ్చారు? దుంపముఖమూ వాడునూ" అంటూ అసహ్యించు కుంటున్నాడో పొందూరు ఖద్దరు పంచె పెద్ద మనిషి.

"ఏం తప్పు?" సాధారణంగానే అన్నాడు సత్యం. "మనతో వాడు కూడా టిక్కెట్టు కొన్నాడుకదా?"

"అసలలాంటి వాళ్ళని బస్సెక్క నివ్వకూడదు" ఇంకొకరి స్టేట్మెంటు.

"ఎందుచేతనో" సత్యంఎదురుప్రశ్న?.

నానాటికీ సనాతన హిందూ సంప్రదాయం మంట గలిసి పోతున్నది. కొండ జాతివారిని తెచ్చి నెత్తిపై ఎక్కిస్తున్నారు. కాలవైపరీత్యం". ఓ సనాతనుడు గుండె బాదుకుంటున్నాడు.

"ఆగండాగండి ఎందుకలా గుండెబాదు కుంటారు? ఇప్పుడు మీకు వచ్చిన కష్టం ఏమిటో నా కర్థంగావటంలేదు? అంటూ సత్యం వారించాడు. కాని అతని మాటల్లో వెటకారం ధ్వనిస్తూంది.

"ఈ గుండె ఎప్పుడో ఆగిపోవలసింది, బాబూ! గాంధీగారొచ్చి బ్రాహ్మణ్యాం మంట గలిపి, హిందూ సంప్రదాయం హీన దశను పట్టి నప్పుడే ఆగవలసింది. ఏదో మొండి ఘటాన్ని కాబట్టి ఆగకుండా ఇలా ఈడ్చు కొస్తున్నాను."

"అయ్యో, ఎందు కంత బాధ పడుతున్నారు, ఆగిపోతానన్నదాన్ని ఆగనివ్వకుండాను. ఇప్పటి కైనా వదిలెయ్యండి. అలాంటి గుండెలు ఎన్ని ఆగితే ప్రపంచానికి అంత మేలు జరుగుతుంది. అయినా గాంధీ గారికీ, బ్రాహ్మణ్యానికీ సంబంధ మేమిటండీ? ఆయన హిందూ మతం చేత వేరుగా చేయబడిన, అణచి త్రొక్కబడిన జాతిని పైకి తీసుకు రావాలని ప్రయత్నించారు. ఇంతేగాని, ఆయనవల్ల హిందూ మతానికి ఏవిధమైన అపకారం జరగలేదు. కాకపోతే, సర్వ మానవ సమత్వం అనే ప్రవాహానికి మీ గుండెల్లాంటి బండలు అడ్డంగా నిలుస్తున్నాయి. ఆ బండలను పిండి చేసి ముందుకు సాగి నప్పుడు భారత మాత మెడలో అభ్యుదయ తోరాలు వ్రేలాడుతాయి. ఆ పని జరిగినంత వరకూ వేచి ఉండాలి మరి?' అని ఎత్తి పొడిచాడు సత్యం.

"ఏమిటి నాగుండె ఆగిపోవాలా? నేను చచ్చిపోవాలా? ఓరి నీ పిండా కూడు..., అని నెత్తి నోరు కొట్టుకోవడం మొదలు పెట్టాడు సనాతనుడు.

"మీరూరుకోండి పూజారిగారూ" అని సముదాయిస్తూ ఒక జరీకండువా సత్యాన్నుద్దేశించి "ఏమయ్యా, నీకుబుద్ధుందా? అంత పెద్ద మనిషిని, అగ్ర కులస్థుణ్ణి పట్టుకొని అంతలేసి మాట లంటావా"

కె. సాంబశివరావు

అన్నాడుకోవడంగా. ఇంచుమించుకొట్టేంత పని చేశాడు.

"ఏ విషయంలో పెద్ద మనిషినో నా కర్థంకాలేదండి. వయసొక్కటే పెద్ద తనానికి అర్హతైతే రాళ్ళు, రప్పలను కూడా గౌరవించ వలసి వస్తుంది. ఇక కుల మంటారా? మీలాంటి వారికే అగ్రకులమైతే కావచ్చుకాని, నా దృష్టిలో అన్నికులాలు ఒక్కటే." సత్యం గంభీరంగా వున్నాడు.

"ఏమిటయ్యా ఏ వితండ వాదం? బ్రాహ్మణుడూ, గిరిజనుడూ ఒక్కటే నంటావా?" నుదుట నూరు నామాలు పెట్టుకున్న ఓ మధ్యం కాయుడు అటకాయించాడు.




"మనుష్యులకీ అంటాము. వాడిదీ, వీడిదీ ఒకే రక్తం. ఇద్దరూ మానవులే. కాకపోతే వాడు కొండను పిండి చేసి, బీడును సాగు చేసి బంగారాన్ని వెలికి తీసే కష్టజీవైతే, వీడు స్తోత్రాలు వల్లించి, కాకాలు బాకాలు ఊది కడుపు నింపుకునే సోమరిపోతు." ఇంతగా ఎదురు తిరిగినా సత్యం ధైర్యంగానే సమాధాన మిచ్చాడు.

"అయితే మన లాగే పరిశుభ్రంగా బట్టలు వేసుకుని పక్కన కూర్చుంటే ఎవరు కాదనగలరు?" ఒక తటస్థుని సంశయం.

"వాళ్ళు కొండల్లో బతికే వారు, ఆ పరిస్థితులకు వాళ్ళు అలాగే ఉండాలి. ఉదాహరణకు మనం పాంటూ, షర్టూ వేసుకుని, బూటు తొడుక్కుని వ్యవసాయం చెయ్యగలమా? పరిస్థితులను బట్టి ఉంటుంది వేషం. దానికి తోడు ఆర్థిక ఇబ్బందులు. రోజంతా కష్టించి పని చేసి, సంపదను పెట్టుబడిదారు ఇంట్లో పోసి, తమ కడుపులను నింపుకోలేని కష్టజీవులు వీరంతా. ఆ కొండల్లోనే మగ్గుతూ జీవితాన్ని ఈడ్చు కొస్తున్నారు. ఇప్పుడిప్పుడే బయటి ప్రపంచాన్ని చూడగలుగుతున్నారు. ఇప్పుడు మనం చేయవలసినది వాళ్ళను అసహ్యించు కోవడం కాదు; వాళ్ళకు తగిన విధంగా నాగరికత నేర్పాలి. ఆర్థికంగా సహాయ పడాలి. వారి చిత్త ప్రవృత్తులను అర్థం చేసుకోవాలి. పెట్టుబడి దారీ రాబందుల కబంధహస్తాల నుండి వాళ్ళను రక్షించాలి." ఉపన్యాస ధోరణిలో చెపుతున్నాడు సత్యం. సరైన తెలుగు మాట్లాడ లేకపోయినా సత్యం చెబుతున్న దేమిటో అర్థమైన ట్లుంది ఆ కొండజాతి వారికి. అందుకే నేమో అతని వైపు కృతజ్ఞతా భావంతో చూస్తున్నారు.

'వీడు కొరకరాని కొయ్యలా ఉన్నాడు. వాదించి గెలవడం కష్టం' అనుకుని మౌనవ్రతం దాల్చారు మిగతా వారు. లోపల్లోపల మండుతూనే ఉంది, పాపం.

సత్యానికి ఎదురు సీట్లో కూర్చున్న ఓ యువతి అతనివైపు పరిశీలనగా చూస్తున్నది. ఆమె మనసులో ఏ భావాలున్నాయో కాని ముఖంపై ప్రస్ఫుటంగా తెలియడం లేదు. సత్యాన్ని ఆమె ఏ భావంతో చూస్తున్నదో కాని చుట్టు పక్కల ఉన్న వారు మాత్రం ఆమెను ఎగా దిగా చూస్తున్నారు. ఆమె వయసు ఇరవై ఇరవై అయిదు మధ్య ఉంటుంది. మంచి చాయ గల శరీరం. సౌందర్యారాధకులకు సమ్మోహనాస్త్రం. కామాంధులను ఆత్మ హత్య చేయించగల శక్తి, సౌందర్యం ఆమెలో ఉన్నట్లు తెలుస్తుంది.

"మీ పేరేమి టమ్మాయ్?" ఓ ముదుసలి కుతూహలం.

"భారతి". ఆ అమ్మాయి ముక్తసరి సమాధానం.

'ఎక్కడి నుండి వస్తున్నావ్?' అని అడగాలనుకుని, 'అయినా ఎక్కడి నుండి వస్తే మన కెందుకు? అమ్మాయి కలుపుగోలుమనిషిలా లేదు' అని తన ప్రశ్నను ఉపసంహరించుకుంది ముదుసలి.

భారతి చూపులు సత్యంపై నుండి మరలినా, ఆమె మనసు మాత్రం అతని గురించే ఆలోచిస్తున్నది. ఇలాంటి మంచి భావాలు, ఆదర్శాలు గల వ్యక్తులు ఇంకా మన దేశంలో ఉన్నారా? అని ఆశ్చర్య పోతున్నదో, లేక ఎందు కొచ్చిన తగాదా ఇతనికి? హాయిగా కాలు మీద కాలు వేసుకుని ఈ ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించకుండాను? పిచ్చివాడులా ఉన్నాడు. ఈ లోకంలో బతకడం ఎలాగో తెలియని వాడు. లేకపోతే ఏమిటి? నా అందాన్ని చూసి ఇంత మంది కాంక్షతో మతులు పోగొట్టుకుంటున్నారే? ఒక్కసారైనా ఈ వైపు చూడకూడదా? చూస్తే అతని బ్రహ్మచర్యాని కేం భంగం వస్తుంది? నా అందం అతన్ని ఆకర్షించలేక పోయిందా?' ఈ విధంగా ఆమె ఆలోచనలు కొనసాగుతున్నాయో చెప్పడం కష్టం. కాని ఒకటి మాత్రం నిజం. ఆమె మాత్రం సత్యం వైపు క్షణక్షణానికీ చూస్తున్నది. ఒక్కసారైనా తన వైపు చూడలేకపోతాడా అన్న ఆశతోనేమో!

సత్యానికి సినిమా కథల్లో హీరోకు ఉండవలసిన లక్షణా లన్నీ ఉన్నాయి. అతనుకూడా ఇంచుమించు ఆమె వయసు లోనే ఉన్నాడు. కాకపోతే నేటి కాల పరిస్థితుల కనుగుణంగా చెంపలూ, మీసం ఉంచాడు. హిప్పీ జుట్టా అంటే అదీ కాదు. డిప్పు కటింగా అంటే అదీ కాదు. మధ్యస్థంగా, నల్లగా, నాజూగ్గా ఉండే అతని జుట్టు. మొత్తానికి ఆ కళ్ళలో ఒక విధమైన కాంతి కనిపిస్తుంది సూక్ష్మంగా పరిశీలించే వారికి. మనస్ఫూర్తిగా... ద్వాసంతో చూసేవారికి ఆ కళ్ళల్లో పట్టుదల, ఏ పనినైనా ఇట్టే చేయగల దన్న నమ్మకం కలుగుతుంది. కొందరి కళ్ళకు పొగరుబోతుగా కనిపిస్తాడు. పెద్ద బొజ్జల బడా నాయకులకు అతన్ని చూడగానే కొద్దిగా బెంగకు పుడుతుంది. తీరా చూస్తే ఈ సత్యానికేదైనా పదవి ఉందా? అని అనుమానం రావచ్చు. కాని అదీ లేదు. పోనీ, పెద్దవాళ్ళ అండ ఉందాఅంటే అదీ లేదు. కాకపోతే విద్యార్థి నాయకుడా అంటే అంతకంటే

కాదు. అయితే మరెవరీ సత్యం? పట్ట పగలే దోపిడీ జరుగుతుంటే చూస్తూ సహించలేని మనిషి. కళ్ళెదుటే కొంప అంటుకు పోతూంటే కాళ్ళు ముడుచుకు కూర్చో లేని మానవత్వం గల మనిషి. సంప్రదాయం పేరుతో అసమానత ప్రజ్వరిల్లుతూంటే తన సానుభూతి అనే పన్నీటి ని పోసి ఆర్పడానికి ప్రయత్నించే యువకుడు.

అప్రయత్నంగా సత్యం భారతి వైపు చూశాడు. కాని ఆమె చూపు తన పైనే ఉందని అప్పుడే తెలుసుకో గలిగాడు. అనుకోకుండా జరిగిన హఠాత్ సంఘటనకు ఆమె బిత్తర పోయింది. కాని సిగ్గుతో మాత్రం తల దించుకో లేదు. ఏమీ జరగనట్లు తన చూపుల కోణాన్ని మార్చింది. ఏమీ పని లేక, వారిద్దరినీ పరిశీలిస్తున్న కొందరు ప్రయాణీకులు విపరీత అర్థాలను వెతకడానికి ప్రయత్నిస్తున్నారు. సహజమే మరి? తప్పు పట్టడం సమాజం లక్షణం. ప్రకృతి ప్రేరణకు లోను కావడం యువక లక్షణం.

ఇంతలో బస్సు ఒక్కసారిగా ముందుకు ఒరిగింది. మరు క్షణం లోనే ఏం జరిగిందో ఊహించడానికి అవకాశం లేకుండానే వెనక భాగం కిందికి క్రుంగింది. ఇక ప్రయాణీకులసంగతిఎలా ఉంటుందో వర్ణించ నవసరం లేకుండానే ఊహించ వచ్చు. కొంతమంది ప్రాణాలు పోయా యనుకున్నారు. మరి కొంత మంది పోతున్నాయి అని, ఇంకొంత మంది పోతా యని అనుకున్నారు. ఈ హఠాత్ సంఘటనకు ఎవరికి దొరికిన ఆధారం వారు పట్టుకున్నారు. కొందరికి ఇనుప కమ్ములు దొరికాయి. కొందరికి ఎదుర సీట్లు దొరికాయి. మరి కొందరికి ఎదుటి మనుష్యులు దొరికారు. సత్యం, భారతి ఈ మూడో కోవకు చెందిన వారు. కాని సత్యం తల ఆమె భుజం మీదుగా పోయి ఆమె కూర్చున్న సీటు వెనక భాగపు ఇనప కమ్మీను ఢీ కొట్టింది. సత్యం వచ్చి తన పైన పడడం వలన భారతికి దెబ్బ లేమీ తగల లేదు. కాని పైన పడిన వ్యక్తి తిరిగి లేవలేదు ఆమెకు కోపం వచ్చి విసురుగా పైకి నెట్ట బోయింది. కాని, అతని నుదుటి నుండి కారుతున్న రక్తం తన పైపై పడేసరికి ఆందోళన చెంది మెల్లగా అతనిని పొదివి పట్టుకుంది. ఈ లోగా సర్దుకున్న ప్రయాణీకులు ఏమయిం దంటూ చుట్టూ చేరారు. కొంత సేపటికి తేరుకున్న సత్యం ఏం జరిగిందో అర్థం కాక అయోమయంగా చూశాడు "ఏమైం దని" అడుగుతూ. "ముందు బస్సు దిగండి, తరవాత చెబుతాము" అంటూ అతనిని కిందకు దించిం దామె. కొండ జాతివారుకూడా వారిని అనుస రిస్తూ ఓ చెట్టు వద్దకు చేరారు. ఆమె తన కర్చీఫ్ తో అతని తలకు కట్టు కట్టింది నీళ్ళలో తడిపి. "అసలేం జరిగింది? ఈ బస్సు ఈ బంటాలో ఎలా దిగబడిం" అని సత్యం తన చుట్టూ చేరిన కొండజాతి వారిని అడిగాడు.

"అస లేటయ్యిందంటే" అంటూ ముందు కొచ్చాడు ఏరడు.


"నువ్వుండెహె— నీ కేటి తెల్సు?" అని నీరడ్ని వెనక్కు లాగి తా నందు కున్నాడు సూరయ్య. "బచ్ నోసం మనందరి కంటే ముందున్నాడే? ఆడే? ఆ సెక్కరం తిప్పుతున్నోడు? ఆడు ఒక్క సుట్టు గలదా అయిపోయి సెక్క రాన్ని గిరిక్కున తిప్పినాడు. అ నాగా తిప్పినప్పు డేటయింది దంతే....' అంటూ సూరయ్య చెబుతూండగానే మధ్య అందుకున్నాడు నర్సిగాడు.

"ఒరోరె సూరిగే? అదేటిరా సెప్పడం? బావు కేటైనా తెలుత్తు న్నాదా నువ్వు సెప్పింది? ఎదవ నాయాల. పక్కకిరా నాను సెప్పుతాను' అంటూ ముందు కొచ్చి "బచ్ ఇనాగా ఎల్తు న్నాదా, బాబు, పుసుక్కు నొక నారీ హోడు జోరు గొచ్చినాడు, బాబూ. అప్పు, డీనబ్బ; ది బచ్ ను గుద్దేత్తడేటో నని ఈడు సెక్కర మిటు తిప్పినాడు. నా నిదంతా సూత్తుండాను. బచ్ ఊబినోకి కూరుప్పోయింది".

"ఎనిమిది గంట లయింది. ఈ రాత్రి పూట ఎవడు మనకి సాయం సేత్తాడు? తెల్లార్లు జాగారమె" అని క్లీనరు విచారము వెలిబుచ్చాడు. "ఏమయ్యా? మామా టేమయినట్టు? ఈ రాత్రికి ఏ వేళ కైనా ఇంటికి చేరాలి" అంటూ డ్రైవర్ను గదమాయిస్తున్నాడో ప్రయాణీకుడు.

"మా ఆవిడకు నేను లేకపోతే నిద్ర పట్టదు. ప్రెక్నెంట్లో వో స్టూడెంట్ వెధవ కూడా ఉన్నాడు. మంచి చిక్కు లోనే ఇరుకున్నాను." ఇదీ పెళ్ళయిన కొత్తలో వున్న ఓ కుర్రకారు బాధ.

"బాగా అయిం దాఖరికి నేను బయలు దేరి నప్పుడే అనుకున్నాను—ఇలాంటి దేదో జరుగుతుందని, ఆ తెలుకలి వెధవ కనిపించాడుగా." పూజారి సణుగుడు.




రెండవ ఆట సినిమా తప్పిపోయిందని ఒక విద్యార్థి.

ఇలా ఉంది ప్రయాణీకుల పరిస్థితి "ఉండండయ్యా! మేము మాత్రం మీలాంటి మనుష్యులం కామా!.. కాని ఏం చేస్తాం? ఇదే ఆఖరి ట్రిప్పు ఈ రూట్లో మరే బస్సూ తెల్లవారే వరకూ రాదు. టౌన్ ఇంకా [illegible] మైళ్ళ దూరంలో ఉంది. తెల్లవారగానే [illegible] చేసి వెళ్ళొచ్చు" అని చెప్పాడు కండక్టరు ప్రయాణీకులతో.

ఎవరి కనువైన చోటు వారు చూసు కుంటున్నారు పడుకోడానికి. సత్యం ఓ చెట్టుక్రింద పడుకోవడానికి సిద్ధ మయ్యాడు. భారతికి ఎక్కడ పడు కోవాలో అర్థంకాలేదు. అందరి కంటె సత్యంతో ఎక్కువగా పరిచయము, గౌరవ భావము ఏర్పడినందువల్ల అతనికి చేరు వలో పడుకోవడానికి నిశ్చయించు కుంది. 'నా కసలే భయమెక్కువ ఇక్కడే పయ్యాలు న్నాయో? ఏ జంతువులు న్నాయో?', అంటూ పక్కకు చేరింది ఆమె. ఇదేంటండీ,ఇక్కడ పడుకుంటారా? అంటూ ఆశ్చర్యంగా అడిగాడు తను దూరంగా జరుగుతూ. 'ఏంటండీ" అలా విదిలించేస్తారు. నాకు భయంగా ఉందంటే" అంటూ ఏడుపు ముఖం పెట్టిం దామె.


"ఆ ముసలమ్మల పక్క వెళ్ళి పడు కోండి ఏ భయమూ ఉండ"దని కొద్ది దూరంలో ఉన్న ఆడవాళ్ళ వైపు చూపిం చాడు. అక్కడకెళ్ళి వాళ్ళతో మాట్లా డింది. వాళ్ళ మాటలు నాకు నచ్చవు అంటూ గొణిగిం దామె.

"ఇక్కడే పడుకుంటారా? అయితే మీ ఇష్టం.దెయ్యాలూ జంతువుల కంటె నావల్లే ఎక్కువ ప్రమాదం" అన్నా డతను. '[illegible]' అని ముసనగా నవ్వుతూ అక్కడే పడుకుం దామె.

* * *

కోడి తొలి కూత కూయడానికి తే దక్కడ. కాని వివిధ జాతుల పక్షులు నిద్ర మేల్కొని తమ కంఠ రావములను సవరించుకుంటున్నాయి. తూర్పు దిశ నుండి వెలుగు కిరణాలు అంబర వీధుల పయనించి మేల్కొలుపు తున్నవి. భారతి నిద్ర మేల్కొని చూసేసరికి తన కాళ్ళు అతనిపైన, అతని చేయి తన గుండె పైన చోటు చేసుకోవడం గమనించి ఒళ్ళు జలదరించగా, మెల్లగా అతని చేతిని తన గుండెలపై నుండి తొల గించింది.

క్లీనరు, డ్రైవరు ప్రక్క ఊళ్ళోకి వెళ్ళి లావుపాటి తాళ్ళు తీసుకు వచ్చారు. ఎంతో బాధపడి బంటాలో దిగబడిన




హెల్త్ క్విజ్ నంబరు 38 లో ప్రశ్నలకు జవాబులు హెల్త్ క్విజ్ నంబరు 40 తో పాటు ప్రచురించగలము.

బస్సును బయటకు లాగారు కొందరు జాతివారు. చేవలేనివారు చూస్తూ నిల్చున్నారు. మరి ఒక గంటన్నర కాలంలో బస్సు శ్రీకాకుళం చేరింది.

* * *

ఆ రోజు తనని చూడడానికి నాన్నగారి స్నేహితుల కుమారుడు వస్తున్నాడట, ఎం.ఏ. చదివాడట. ఎలా వుంటాడో అందగాడో అంద వికారో, మనసున్న వాడో? కాడో?— అని ఆలోచిస్తూ! 'చ చ ఈ పెద్దవాళ్ళతో వచ్చిన గొడవే ఇది. ఎక్కడో వున్న ముక్కు, మొహం తెలియని వాణ్ణి తీసుకొచ్చి పెళ్ళి చేసుకో మంటారు. పోనీ, ప్రేమించి పెళ్ళి చేసుకుందామంటే నచ్చిన వాడు ఇప్పటికీ కనిపించలేదు. అందముంటే మంచి మనసుండదు. మంచి మనసున్నా కొందరికి చదువుండదు. చదువు ఉన్నా సంస్కారం మరి కొందరి కుండదు' అంటూ తనలో తానే మథనపడసాగింది భారతి.

అంతలో 'పార్వతీ' ఎవరొచ్చారో చూడు అన్న నాన్నగారి గొంతు వినిపించి తన గది కిటికీలోంచి వరండా వైపు తొంగి చూసింది. ఇంకేముంది! కళ్ళు బైర్లు కమ్మాయి. ఒక్కసారి ఆనందంతో ఉప్పొంగి పోయింది. తను ఏ సంఘటనైతే కలగా మిగిలిపోతుందను కుందో అదే ఇప్పుడు నిజమైంది. వరండాలో నాన్నగారి ప్రక్కన సత్యం. అదే సూట్ కేసు. ఒక ఉదుటున వెళ్ళి సత్యాన్ని కసితీరా కౌగిలించుకో వాలను కుంది. అడ్రస్ ఇవ్వకుండా వెళ్ళిపోయినందుకు రెండు చెంపలా వాయించాలనుకుంది. కాని సభ్యత అడ్డువచ్చి ఏమీ చెయ్యలేక అలాగే సత్యాన్ని తనివితీరా చూస్తూ న్నది. అంతలో అమ్మ వచ్చింది వంటింట్లోంచి. "చిన్నప్పుడు మహా ముచ్చట పడి ఆడించే దానివి, ఎర్ర బుగ్గల అల్లుడంటూ వాడి బుగ్గలు పిండే దానివి, గుర్తుందా? వాడివాళ వస్తానన్నానుగా ఇదిగో వాడే వీడు. ఇంక మీరుమీరు చూసుకోండి. బజారు పని చూసుకొని త్వరలో వస్తాను" అంటూ బయటకు వెళ్ళారు సీతారామయ్య గారు.


"నా బాబే! ఎంత వాడవయ్యావు? అసలు నీకీ అత్తయ్య గుర్తుందా? ఇప్పుడీ అత్తయ్యతో ఏం పని నాయనా? నీకు? పెద్దవాడ వయ్యావుగా? చిన్నప్పుడైతే సున్నుండల కోసం కొంగు పట్టుకు తిరిగే వాడవు" అంటూ పార్వతమ్మ సత్యాన్ని లోపలకు తీసుకు వెళ్ళింది. ఆమె వెంట నడుస్తూనే "అదేంటి అత్తయ్యా, అలా అంటావు? వీలుకాక రాలేదు గాని నిన్ను మరచిపోయాననా? అది సరేగాని, మన బేబీ ఏది?" అంటూ ఆరు సంవత్సరాల పిల్లలుండే ఎత్తు వరకూ చెయ్యి పెట్టి సంజ్ఞ చేస్తూ అడిగాడు.

"బేబీ ఎవర్రా ఓహో, భారతా! అదింకా బేబీయే అనుకున్నావేంటి? అది కూడా నీలాగే పెద్దదయింది" అందామె.

"అదిసరే మరి ఇంట్లో కనిపించదేం?"

"అమ్మాయ్, ఇలారా. ఎవరొచ్చారో చూడు?" అంటూ భారతిని పిలిచింది పార్వతమ్మ. కాని ఎంత సేపటికీ ఆమె గది నుండి బయటకు రానందున 'సిగ్గు పడుతుందేమోలే' అంది సత్యంతో. 'నావద్దర సిగ్గెందుకూ?' అంటూ గది లోకి వెళ్ళాడు సత్యం. లోపలకు వెళ్ళిన సత్యానికి లోపల ఎవరూ కనిపించక పోయేసరికి ఆశ్చర్యపోయి చుట్టూ

చూశాడు. ఇంకా కనిపించలేదు. అలా ధ్యానంతో అలాగే ఒక్క క్షణం అలా నిల్చున్నాడు. గది మధ్య భాగంలో అంతలో తలుపు చాటున ఉన్న భారతి తలుపుపై తన మృదువైన వ్రేళ్ళతో అతడు ఇద్దంగా కొడుతూ సౌంజ్ఞ చేసింది. తలుపు దగ్గర నుండి మృదం గంతో ముత్యాల ధ్వని మిళితమైనట్లు ఆమె వ్రేళ్ళతో తలుపుపై కొట్టిన ధ్వనితో గాజుల గలగలలు వినిపించే వరకే వెనుదిరిగి చూశాడు. సత్యం. సత్యం మరింత ఆశ్చర్యపోవడంలో ఆశ్చర్యం లేదు. 'ఆ భారతే ఈ భారతా?' అంటూ నమ్మలేకున్నాయి సత్యం కళ్ళు. కాదు, ఈ భారతే ఆ భారతి అంటూ ధృవ పరుస్తూంది మనసు. అతను ఆశ్చర్యంలోనుండి తేరుకోవక ముందే అతని హృదయాంలో వేయి గొంతుకలతో ఎలుగెత్తి పిలుస్తున్న భారతి! అన్న పదం గొంతుదాటి బయట పడింది అప్రయత్నంగా. ఆ కంఠ స్వరంలో మత్తున్నది. ప్రేమ ఉన్నది. అభిమాన మున్నది. అనురాగ మున్నది. ఆశ్చర్యం కూడా కలిసినది. అన్ని రాగా లతో మిళితమైన అతని కంఠ స్వరం గాలిలో తరంగాలుగా ప్రవహించి, పయ నించి, మృదు మధురంగా ఆమె చెవిని తాకే సరికి, మత్తు మందు జల్లబడిన మనిషి స్పృహ కోల్పోయినట్లు, తన హృదయ వీణా తంత్రులు ఎవరో మీటినట్లు, శరీరమంతా విద్యుల్లత ప్రవహించగా, ఏవేవో లోకాలలో విహరిస్తున్న భారతి ఈ లోకాన్నే మరచి తన కాధారంగా ఉన్న తలుపును ఇంకా గట్టిగా కరచి పట్టుకుంది. అంతలో సత్యం చేయి మతి మెత్తగా తన బుజాన్ని తాకే సరికి నరాలు జివ్వు మనగా తలను మరింత కిందకువంచిం దామె. ఆ క్షణంలో సిగ్గుతో దూరంగా జరగాలనుకుంది. అక్కడ నుండి పరి గెత్తాలనుకుంది. కాని ఏదో అశక్తత ఆమె నావహించింది. ఒక్క అడుగ కూడా కదపలేక పోయింది. అతను ఆమె చిరు గెడ్డం పట్టుకొని, తలపైకెత్తి కళ్ళల్లోకి చూశాడు. అంతే ఎన్నాళ్ళ నుండో ఎదురు చూస్తూన్నదే సుసాక్షా త్కారమైనట్లైంది సత్యానికి. మన్మ థుని మానవాకారాన్ని చూస్తున్నట్లని పించింది భారతికి. ఇక నిగ్రహించుకో లేక 'బావా' అంటూ అతని బాహు వుల్లో చేరిం దామె. ఈ సమాగమమే సృష్టి కి మూలం ఇదే మనిషిని హద్దు ల్లో ఉంచగల మహిమ గలది. స్త్రీ పురుషుని కౌగిలిలో పులకించి పోతూ తన చుట్టూ ఓ రక్షణ కవచం ఏర్పడినట్లు భావిస్తుంది. గుడిలోని దేవతలా తనలో దాచుకుంటూ ఆరాధిస్తాడు. పురుషుడు. వయస్సులు, ప్రేమ పూరిత హృద యులైన వీరిద్దరి కలయిక ప్రకృతి న్యాయం, సహజ సిద్ధమూను. కాని చట్ట రీత్యా దంపతులు కాలేదు. కావున ఇది సంఘం దృష్టిలో తప్పు. ఇది సాంఘిక న్యాయం. ఊహా లోకం నుండి బయటపడి, సిగ్గుతో అతని బాహువులనుండి బయట పడి ఎడంగా అంకించుకుంది భారతి.



రాత్రి భోజనాలు అయినవి. పిన్ని పాటే మాట్లాడు కున్న తర్వాత సత్యం తనకు కేటాయించిన గదిలో పడు కున్నాడు. సుమారు అర్ధరాత్రి సమ యంలో తలుపు చప్పుడైంది. తలుపు తీసి చూడగా భారతి ఎదురుగా ఉంది. ''బావా! దాబా పైకిరా నీతో కొద్దిగా మాట్లాడాలి'' అంటూ ఒక్క క్షణ మైనా ఎదురు చూడకుండానే దాబా పైకి దారితీసిందామె. ఆశ్చర్యంతో ఆమె ననుసరించాడు సత్యం. పైకి వెళ్ళిన తరువాత ''ఏంటీ అర్ధరాత్రి సమయంలో నీకేమన్నా మతి పోయిందా?'' అన్నాడు సత్యం.

''నీతో చాలా మాట్లాడాలి. మళ్ళీ రేపు వీలవుతుందో లేదో నని'' అంది ఆమె. ''సరేలే. ఏమిటావిషయం''అన్నాడు సాధారణంగా. ''పెళ్ళిచూపులు కొచ్చావా, బావా?'' అం దామె.


''ఆ విషయాలు మాట్లాడడానికి అర్ధరాత్రే దొరికిందా నీకు?'' అన్నా డతను.

''అది కాదు. అసలు విషయం వేరే ఉంటేనే?'' అంది సంశయిస్తూ.

''ఏమిటి, చెప్పు. పోనీ, పెళ్ళిచూపులకే వచ్చాననుకో'' అన్నాడు. ''అనుకోవడం కాదు. ఖచ్చితంగా చెప్పాలి'' అం దామె.

''పెళ్ళి చూపులకే వచ్చాను. విషయ మేమిటి, చెప్పు'' అన్నా డతను.

''ఏమీ లేదు. బావా? రేపు వెళ్ళి పోతున్నావు కదా. ఫ్రీగా మాట్లాడు కుందామని పిలిచాను. అంతే'' అంటూ సంభాషణ దారి మళ్ళించింది. ఆమెను దగ్గిరకు తీసుకుంటూ ''చూడు భారతీ, మనం యువకులం. అందులోనూ పరస్పర రాగరంజితులం. ఇలాంటి నిశా ఒంటరి



రాజఠీవి

ఫొటో—ఎస్. ఎస్. గ్రోవర్ (రోహ్‌తక్)

సమయాలు ఎంతటి వారికైనా ప్రేరే పిస్తాయి; తప్పు చేయిస్తాయి. అందు చేతనే మనం అలాంటి సమయాలు రాకుండా చూసుకోవాలి. ఉదాహరణకు— మన మిక్కడ తప్పు చేశామే అనుకో. మన తప్పును తెలుసుకునే వారు ఎవరూ లేరు. దండించే వారు అంతకంటే లేరు. కాని స్త్రీ పురుషు లిద్దరూ కలిసి చేసిన తప్పుకు స్త్రీని దండిస్తుంది ప్రకృతి. ఎందుకంటే, ఆ పాప భారం మోసే బాధ్యత స్త్రీది కాబట్టి. రా, రా, బంగారం లాంటి నిద్ర పోతుంది'' అంటూ ఆమెను రథకూడా కిందకు దించాడు.

సత్యం అందరికీ వీడ్కోలు చెప్పి ఇంటికి చేరాడు. అతని మనసు తేలిక పడింది. భారతి కలయిక ఒక అదృష్టంగా భావిస్తున్నాడు. మరి కొద్ది రోజులలో భారతి తన సహధర్మచారిణి కాబోతుంది. ఇద్దరూ కలిసి స్వర్గపు అంచులు చూస్తాం. అవే ఒడిలో తను, తన కౌగిలిలో ఆమె ...' అని తన్మయమైన ఊహాలోకంలో విహరించ సాగాడు సత్యం. కాలగర్భంలో ఇంకో అయిదు రోజులు గడిచాయి. భారతి దగ్గర నుండి ఎదురు చూస్తున్న ఉత్తరం వచ్చింది. ఆనందం తో కవరు చించి చదవసాగాడు.

"డియర్ బావా,"

అబ్బ ఎంత మధురమైన సంబోధన అంటూ పొంగి పోయాడు.

"నా ఉత్తరం కోసం క్షణ క్షణమూ ఎదురు చూస్తుంటావని అనుకుంటాను. అందుచేతనే ఉత్తరం ఆలస్యంగా వ్రాస్తున్నాను. 'ఎందుకంటే నిరీక్షణ లోనే ఆనందపు పాలు ఎక్కువ.' ఇక అసలు విషయానికి వద్దాం బావా! నువ్వు నన్ను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నావని నాకు తెలుసు. నేనుకూడా నీ విషయంలో అంతేనని నీకుకూడా తెలుసు. బావా! నిన్ను ప్రేమిస్తున్నాను. ఆరాధిస్తున్నాను. ఆ విషయాన్ని నా మనసు గట్టిగా చెప్పుతున్నది. కాని నేను సాధారణ స్త్రీని బావా. సాధారణ స్త్రీకి వలె నాకుకూడా కొన్ని కోర్కెలున్నవి. కానీ ఆ కోర్కెలు తీర్చ గలవాడు సామాన్య పురుషుడు మాత్రమే. నేనూ ఆదర్శాలను, ఆశయాలను సమర్థిస్తాను. వాటిని ఆచరణలో పెట్టిన వారిని అభిమానిస్తాను. కాని నేను ఆచరించ లేను. ఎందుచేత నంటే నాకు ఇతరుల సౌఖ్యం కంటే నా సౌఖ్యం, నా కుటుంబ సౌఖ్యం ముఖ్యం. ఇతరుల నుద్ధరించడానికి నేను కష్టపడ లేను. మరొక విషయం చెబుతుంటే, చరిత్ర తిరగ వేస్తే ఆదర్శాలను, ఆశయాలను ఆచరణలో పెట్టిన మహానుభావులు కీర్తిని గడించారే కాని, జీవితంలో సుఖ పడినట్లెక్కడా కనిపించ లేదు. నా దృష్టిలో జీవితాంతం సుఖంగా గడపడమే జీవిత పరమార్థం. భారత జాతి దాస్య విముక్తి చేసిన మహాత్ముని పేద కస్తూరి బాకు సంతృప్తి లభించిందంటే నేను నమ్మను. ఐజాక్ న్యూటన్ భార్య సుఖపడిం దంటే అంతకంటే నమ్మను. బుద్ధ భగవానుడు సంసారాన్ని ఉద్ధరించడానికి చేసిన తొలి ప్రయత్నం లోనే భార్యా బిడ్డలను త్యజించాడు.

అలాగే చేయి మోపిన బొట్టుతో, విరబోసిన జుట్టుతో మా లాంటి ఎన్నో భావ పూరిత హృదయాల నాహ్వానిస్తూ అర్థిస్తున్నది దేశమాత. సంఘంలో అనాదిగా పేరుకుపోయిన అనాచారాలను తొలగించి, దురాచారములను అంత ముట్టించి, అన్యాయాన్ని ఎదిరించాలని సమర్థులైన వారిని అంటూ ఆక్రోశిస్తున్నది. నీవు దేశమాత కన్నీరు తుడవ గలవు కాని, భార్యను సుఖ పెట్టలేవని నా ఉద్దేశ్యం. అందుచేతనే ఒక సాధారణ పురుషుణ్ణి పెళ్లి చేసుకోవ డానికి నిశ్చయించు కున్నాను. నీ దృష్టిలో నా నిర్ణయం తప్పైతే నన్ను క్షమించు.

ఇట్లు
నీ ప్రియురాలు
భారతి."

చదవడం ముగించిన సత్యం కళ్లు చెమ్మగిల్లాయి. కొన్ని క్షణాలు పోయిన తరవాత ముఖం గంభీరమైంది. 'భార్య సుఖం కోసం ఆదర్శాలను వదులుతానా? అసంభవం' అంటూ అతని మనస్సు దృఢ నిర్ణయం చేసుకుంది. ★